# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 361 గురువారం | 29 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




7 లో..

## జయపాల్ సేవలు గుర్తించాలి

- అన్ని పదవులకు సమర్థుడు
- ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలుపు..
- రెండుసార్లు ఎంపీగా పోటీ
- అయినా అతి సామాన్య జీవనం
- ఇప్పటికీ బస్సుల్లోనే ప్రయాణం
- నక్సల్స్ కిడ్నాప్ చేసినా ప్రజల మద్దతుతో సురక్షితంగా బయటకు..
- రాజకీయాల్లో తనదైన ముద్ర..
- గవర్నర్ పదవిచ్చి గౌరవించాలంటున్న జనం




8లో

## ఓటర్లు, పోలింగ్ స్టేషన్ల జాబితా రూపొందించాలి

ఎన్నికల సిబ్బందిని గుర్తించాలి

రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి

జీపీ ఎన్నికలపై స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్



8లో

## మెడికల్ ఆఫీసర్‌కు తాఖీదులు

పైడిపల్లి పీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఔషధాల జారీ వివరాల పరిశీలన



8లో

## అత్యాచారం కేసులో రూ.10లక్షల పరిహారం

దేశంలోనే అత్యధిక జరిమానా విధించిన వరంగల్ కోర్టు






# మెస్సీ డౌట్స్!

క్లబ్ కహానీ.. 2

**దిగజారుతున్న వరంగల్ క్లబ్ ప్రతిష్ఠ**

**భుజాలు తడుముకుంటున్న పాలకవర్గాలు**

**పరువు పోతుందన్న భయంతో సైలెంట్**

**1,390కి పడిపోయిన సభ్యత్వాలు**

**ఇందులో 154 అక్రమమే**



వరంగల్ క్లబ్‌గా పేరు మార్చుకున్న ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన అక్రమాలపై ఎన్నెన్నో సందేహాలు.. సమాధానం దొరకని ప్రశ్నలు క్లబ్ ప్రతిష్ఠను దిగజారుస్తున్నాయి. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, పోలీస్ కమిషనర్ వైస్ చైర్మన్‌గా వ్యవహరించడంతోపాటు హనుమకొండ కలెక్టరేట్‌కు కూతవేటు దూరం, సుబేదారి పోలీస్ స్టేషన్‌కు అతి సమీపంలోనే ఉన్న ఈ క్లబ్‌లో ఎన్నెన్నో సిత్రాలు చోటుచేసుకున్నాయి. సభ్యులతో దినదినాభివృద్ధి చెందాల్సిన క్లబ్ కొందరి స్వార్థ బుద్ధితో అప్రతిష్టపాలవుతోంది. పాలకవర్గంలోని కొందరి ఒంటెద్దు పోకడలతోనే క్లబ్ ప్రతిష్ట మంటగలుస్తోంది. గతంలో 1,692 సభ్యత్వాలు ఉండగా నేడు అవి 1,390కి పడిపోవడం పాలకవర్గం పనితీరుకు అద్దం పడుతోంది. అవినీతి, అక్రమాలపై మీడియాలో వివిధ కథనాలు ప్రచురితమవుతున్నా నిజానిజాలను బయట పెట్టేందుకు పాలకవర్గం జంకుతోంది. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు కొత్త, పాత పాలకవర్గాలు వ్యవహరిస్తున్నాయి తప్ప ఏ ఒక్కరు కూడా ఇది అసలు సంగతి అంటూ బయటికి చెప్పక పోవడం విడ్డూరంగా ఉంది. ప్రజా క్షేత్రంలోకి వస్తే తమ పరువు ఎక్కడ పోతుందోనన్న భయంతో ఎవరికి వారు సైలెంట్ కావడంతో క్లబ్ పై సందేహాలకు ఫుల్ స్టాఫ్ పడడంలేదు. - వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి




# మెనీ డౌట్స్!

**దిగజారుతున్న వరంగల్ ఆఫీసర్స్ క్లబ్ ప్రతిష్ఠ**

**భుజాలు తడుముకుంటున్న పాలకవర్గాలు**

**పరువు పోతుందోనన్న భయంతో సైలెంట్**

**1,390కి పడిపోయిన సభ్యత్వాలు**

**ఇందులో 154 అక్రమమే**

**వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి :** గత పాలకవర్గాల నిర్లక్ష్యం.. అసలు సభ్యులకు శాపంగా మారింది. క్లబ్ ప్రతిష్ఠను రోజు రోజుకూ దిగజారుస్తోంది. క్లబ్ లో ఉండి పరువు పోగొట్టుకోవడంకంటే బయటకి వెళ్లి స్వేచ్ఛగా బతుకొచ్చన్న భావనతో సభ్యులు ఒక్కొక్కరుగా క్లబ్ కు దూరమవుతున్నారు. గతంలో శాశ్వత సభ్యులు, సాధారణ సభ్యులు మొత్తం కలిసి 1,692 ఉండగా అది నేడు 1,390కి పడిపోయింది. ఇందులో 154మంది అక్రమంగా సభ్యత్వం పొందిన వారు కావడం గమనార్హం. అంటే సుమారు 300మంది సభ్యులు క్లబ్ కు దూరమయ్యారు. దినదినాభివృద్ధి చెందాల్సిన క్లబ్ లో సభ్యుల సంఖ్య పడిపోవడం ఆందోళన కలిగిస్తున్న విషయం. దీనిపై పాలకవర్గం దృష్టి పెట్టకపోవడం శోచనీయం. అసలు క్లబ్ లో ఏమి జరుగుతుందో బయటి ప్రపంచానికి తెలియకుండా పాలకవర్గం వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## అవి నకిలీవి..

ఒకరిద్దరు కాదు.. ఏకంగా 154 మంది సభ్యులు అక్రమంగా వరంగల్ క్లబ్ లో సభ్యత్వం పొందారు. వీరంతా లక్షన్నర నుంచి మూడు లక్షల వరకు సభ్యత్వ రుసుం చెల్లించి రసీదు పొందామని చెబుతున్నప్పటికీ, వీరి సభ్యత్వ రుసుం ఒక్క పైసా కూడా క్లబ్ ఖాతాలో జమ కాలేదు.



అంతేగాక క్లబ్ సభ్యత్వం కోసం వీరు సమర్పించిన దరఖాస్తులు అందుబాటులో లేవు. వీరంతా ఎవరికి డబ్బులు చెల్లించి ఎవరి నుంచి రసీదులు పొందారో స్పష్టత లేదు. కానీ, గడచిన రెండు క్లబ్ పాలక వర్గం ఎన్నికల్లో వీరంతా ఓట్లు వేశారు. ఆ సమయంలో అప్పటి పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించింది. మొత్తానికి 154 మంది సభ్యత్వాలు..వీరికి ఓటు హక్కు కల్పించిన కమిటీ విషయంలో అందరికీ సందేహాలు ఉన్నాయి. కాగా, గత ఐదేళ్ల క్రితం సభ్యులు డబ్బులు చెల్లించి రసీదులు పొందామని చెబుతున్నప్పటికీ అవి పూర్తిగా నకిలీవని ప్రస్తుత పాలకవర్గం భావిస్తోంది.

## సమాచారం కంప్యూటరీకరణ...

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ఉంది క్లబ్ పాలకవర్గం వ్యవహార శైలి. ఇప్పటికే 154 మంది అక్రమంగా సభ్యత్వాలు పొందారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దిద్దుబాటు చర్యలు చేపడుతున్నారు. వరంగల్ క్లబ్ లోని సభ్యుల పూర్తి వివరాలను కంప్యూటరీకస్తున్నారు. అర్హులు.. అనర్హులను గుర్తిస్తూ సభ్యుల డేటాలో తప్పులను సవరిస్తున్నారు. లైఫ్ మెంబర్లు, సాధారణ సభ్యులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఇందులో నిక్షిప్తం చేస్తున్నారు. సభ్యుల నెలవారి చెల్లింపులు, ఆదాయ, వ్యయాలు.. ఇంకా ఏమైనా ప్రాధాన్యంగా భావిస్తే వాటిని కూడా ఇందులో పొందుపరుస్తున్నారు. భవిష్యత్తులో సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా అందరికీ ఉపయోగపడే విధంగా తగిన సమాచారాన్ని నమోదు చేస్తున్నారు.



# ప్రశాంతంగా ముగిసిన గవర్నర్ పర్యటన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్, హనుమకొండ జిల్లాల పర్యటన ముగించుకుని జనగామ జిల్లా పర్యటనకు బయలు దేరుతున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, తదితరులు గురువారం వరంగల్ ఎన్ఐటి అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. జనగామ జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో పోలీసులు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు గౌరవ వందనం సమర్పించారు. పోలీసుల గౌరవ వందన సమర్పణ అనంతరం బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో గవర్నర్ పర్యటన విజయవంతానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు , జిల్లా యంత్రాంగానికి మీడియా ప్రతినిధులకు, ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె.నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులనే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**ప్రొఫెసర్ ఠాగూర్ రతన్ సింగ్, కోడిమాల శ్రీనివాసరావు**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఏవీవీ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం ర్యాలీని ప్రొఫెసర్ ఏవివి కళాశాల నుంచి ఎంజీఎం సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఠాగూర్ రతన్ సింగ్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మట్టితో చేసిన వినాయకులను పూజించడం ద్వారా ప్రకృతిని ప్రేమించిన వాళ్ళమవుతామన్నారు. కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గణపతి అంటేనే పకృతి, పకృతి అంటేనే గణపతి. పూజలో వాడే ప్రతి పూజ సామాను ప్రతిదీ సహజంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఖర్చులో లభిస్తాయి. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సభ్యులు వసంత, కుమారస్వామి, విజయరావు, బండ కాళిదాస్, పర్యావరణ ప్రేమికులు నరేష్, ప్రకాష్ ,అధ్యాపకురాలు డాక్టర్ ఎస్ అనిత మరియు వాలంటీర్లు శివరాజ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు లొంగుబాటు

**రివార్డు అందజేసిన సీపీ అంబర్ కిశోర్ ఝా**



**వరంగల్ వాయిస్, క్రైం :** నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు, సెంట్రల్ కమిటీ సభ్యులు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్, మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ అలియాస్ సోను దాదా వ్యక్తిగత సహయకుడిగా పనిచేసిన బుజగుండ్ల అనిల్ ఆలియాస్ క్రాంతికిరణ్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట గురువారం లొంగిపోయారు. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలు వెల్లడిస్తూ వరంగల్ జిల్లా, నల్లబెల్లి మండలం, ఆర్షనపల్లి గ్రామానికి చెందిన అనిల్ అలియాస్ క్రాంతి కిరణ్ తల్లిదండ్రులు అప్పటి పీపుల్స్‌వార్ గ్రూప్‌లో పనిచేశారు. వారు మరణించడంతో అనిల్ ను తాతయ్య, నాయనామ్మలే పెంచారు. అనిల్ హైదారాబాద్‌లో ఎల్ఎల్ బి చివర సంవత్సరం చదువుతున్న సమయంలో మావోయిస్టు అనుబంధ సంస్థ అయిన డీఎస్ఈయూ విభాగంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు అధ్యక్షుడిగా అనిల్ పనిచేశాడు. ఇదే సమయంలో అనిల్ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బడే చొక్కరావు ప్రోత్సహంతో 2021 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరాడు. పార్టీలో చేరిన అనిల్ కొద్ది రోజులు కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న, కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్‌ల వద్ద వ్యక్తిగత సహయకుడిగా పనిచేశాడు. అనంతరం 2023 సంవత్సరంలో పార్టీ ఆదేశాల మేరకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం మడ్ ఏరియా కమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు. ఇదే సమయంలో అనిల్ సెంట్రల్ కమిటీ సభ్యుడు,సెంట్రల్ రిజినల్ బ్యూరోకార్యదర్శి మల్లోజుల వేణుగోపాల్,అలియాస్ సోను అధ్వర్యంలో మావోయిస్టు పార్టీ ప్రచార కర్తగా కూడా 2023 నవంబర్ వరకు పనిచేసాడు. చివరగా మావోయిస్టు పార్టీ నాయకత్వం ప్రస్తుత సంవత్సరం జుల్కై మాసంలో అనిల్‌ను తెలంగాణ రాష్ట్ర కమిటీలో ఏరియా కమిటీ సభ్యుడిగా నియమించింది. ఇదే సమయంలో గత జుల్కై 19న బీజాపూర్ జిల్లా పరిధిలోని సిమలదొడ్డి గ్రామ ఆటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో అనిల్ ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. ఈ ఎదురుకాల్పుల్లో మవోయిస్టు దులా మరణించాడు. దీంతో గత జుల్కై చివరి వారంలో అనిల్ తిరిగి మరోమారు మావోయిస్టు పార్టీ మరోమారు కేంద్ర కమిటీ సభ్యుల్కైన కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ మరియు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ అలియాస్ సోను దాదాల వ్యక్తిగత సహయకుడిగా వారి ల్యాప్‌టాప్‌ను ఉపయోగిస్తూ అగ్రనేతల ఆదేశాల మేరకు మావోయిస్టు పార్టీకి సంబంధించిన పత్రికల్లో కథనాలు, వ్యాసాలు, వీడియోలు, ఇంటర్‌నెట్ అనుబంధ కార్యకలపాలు నిర్వహించేవాడు. మావోయిస్టు పార్టీలో రెండు సంవత్సరాలకు పైగా పనిచేసిన అనిల్ గత కొద్ది రోజులుగా నరాలకు సంబంధించిన వ్యాధి సమస్యతో పాటు మావోయిస్టు పార్టీకి ప్రజల నుంచి ఎదురౌవుతున్న వ్యతిరేక అలాగే ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలకు అకర్షితుడ్కై జనజీవన స్రవంతి కలిసేందుకు పోలీసుల ఎదుట లొంగిపొవడం జరిగింది. లొంగిన పోయిన మావోయిస్టు సభ్యుడు అనిల్‌పై ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయల రివార్డు ప్రకటించిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రటించిన రివార్డు చెక్కును లొంగినపోయిన మవోయిస్టు కు పోలీస్ కమిషనర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏకశిల ప్రైమ్‌లో ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, దామెర :** దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో చాలా ఘనంగా ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ ధ్యాన్ చంద్ భారతదేశానికి క్రీడల్లో చేసిన విశిష్ట సేవలను గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థి దశ నుంచి అందరూ క్రీడలలో రాణించి భారతదేశానికి వన్నెతెచ్చే విధంగా మునుముందుకు సాగిపోవాలని, క్రీడలు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. గెలుపోటములను సానుకూల దృక్పథంతో తీసుకోవాలని, ఎవరు నిరుత్సాహ పడకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వస్కుల మణికుమార్, స్టాఫ్ ఇంచార్జి చెన్నబోయిన విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు మంచినీళ్ల ప్రభాకర్, రమ్య, విజయ్, శ్రీకాంత్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు



**వరంగల్ వాయిస్, రాయపర్తి :** మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం మండలంలోని లేబర్తి ఉన్నత పాఠశాలలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగరాజు సదానంద్ ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో ధ్యాన్ బంద్ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ధ్యాన్చంద్ జీవిత క్రీడా విశేషాలు ప్రతిరోజు క్రీడల్లో విద్యార్థులు పాల్గొనడం వలన కలుగు లాభాలను విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలకిషన్, వేణు కుమార్, మాధవి, వెంకటస్వామి, భూక్య హరిలాల్, శివ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, పీఈటీ రఘువీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో ..



**వరంగల్ వాయిస్, కాటారం :** తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేజీబీవీ పాఠశాలలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గిడుగు రామమూర్తి పంతులు, ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు ప్రిన్సిపాల్ చల్ల సునీత పూలమాలలతో అలంకరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా చల్ల సునీత రచించిన తెలుగు దినోత్సవం, క్రీడా దినోత్సవం గూర్చిన 5పాటలను, పద్యాలను విద్యార్థినీలు ఆలపించారు. నృత్యాలు ఉపన్యాసాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. తెలుగు ఉపాధ్యాయురాలు కవిత, పీఈటీ రాజేశ్వరి పాటలు పాడి, కార్యక్రమాన్ని మరింత రక్తి కట్టించారు. కూరగాయలతో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం అని అందంగా అలంకరించారు. ఆట వస్తువులను మధ్యలో పెట్టి విద్యార్థినీలు చుట్టూ చేరి ఆటలకు సంబంధించిన ఉయ్యాల పాటలు పాడి మంత్ర ముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయురాళ్లు కవిత, సరిత, వ్యాయామ ఉపాధ్యాయిని రాజేశ్వరి , అరుణ, విజయ , శ్రీలత, నళిని, రాజమణి, లక్ష్మి స్వప్న, మణిమాల, శిరీష, సుజాత, ఏఎన్ఎమ్ లక్ష్మి , క్రాఫ్ట్ టీచర్ లక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిలుస్తాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం నడికూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 45 మంది లబ్ధిదారులకు రూ.45 లక్షల 5220 వేల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 33 మంది లబ్ధిదారులకు 9 లక్షల 695వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. ఇప్పటి వరకూ నడికూడ మండల వ్యాప్తంగా రూ.1 కోటి 32 లక్షల 15312 విలువ గల 132 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, రూ. 37లక్షల 83500 విలువ గల 126 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలిపారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలని పిలుపునిచ్చారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ సత్యనారాయణ ,హేమా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్హాల్ రావు, కాంగ్రెస్ నాయకులు పర్నెం మల్లారెడ్డి, చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, కోడెపాక కరుణాకర్, సీనియర్ నాయకులు పర్నెం తిరుపతిరెడ్డి, గ్రామాల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ ఫ్లెక్సీ దహనం సిగ్గు చేటు

### బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాజ్యసభ అభ్యర్థి కోసం కవిత బెయిల్ కు సహకరించింది కాంగ్రెస్ పార్టీనేనని, కవిత బెయిల్ పై ప్రధాని మోడీని, బీజేపీని తప్పుపట్టడం సిగ్గు చేటని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. మండిబజార్ లో బీఆర్ఎస్ నేతలు ప్రధాని మోడీ ఫ్లెక్సీ దహనం చేయడంపై గంట రవికుమార్ మండిపడ్డారు. కవితకు బెయిల్ రావడానికి కాంగ్రెస్ సాయం చేసిందన్నారు. లిక్కర్ కేసులో నిక్కచ్చిగా వ్యవహరించిన బీజేపీ సర్కార్ సుధీర్ఘ కాలం కవితను జైల్లో పెట్టిందన్నారు. అయితే ఆమెకు బెయిల్ ఇప్పించింది కాంగ్రెస్ న్యాయవాదుల బృందమే అనేది బీఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలి అన్నారు. కవిత బెయిల్ కోసం కష్ట పడ్డందుకు.. కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింగ్విని తెలంగాణ కాంగ్రెస్ తరపున రాజ్యసభకు ఏకగ్రీవంగా పంపిన బీఆర్ఎస్–కాంగ్రెస్ పార్టీలు. అందుకే కాంగ్రెస్ కు పోటీగా బీఆర్ఎస్ నామినేషన్ వేయలేదు. దేశం విశ్వ గురువుగా మార్చిన మోడీ పై విమర్శలు చేస్తే.. తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ డిప్యూటి మేయర్ భర్త బీఆర్ఎస్ నాయకులు ఎండీ మసూద్, కొంతమంది బీఆర్ఎస్ నాయకులు మండిబజార్ ప్రాంతంలో భారతదేశ ప్రధాని మోదీ ఫ్లెక్సీని బహిర్గతంగా దహనం చేయడంపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని, వారిపై చట్టరీత్యా చర్చలు తీసుకోవాలని వరంగల్ ఏసీపీకి బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు.

## బస్వాపూర్‌లో దొంగల దాడి

### ఐదు తులాల బంగారం, లక్ష నగదు, బైకు చోరీ



**వరంగల్ వాయిస్, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బస్వాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని కొంతమంది దొంగలు ఇంటి యజమానులపై దాడి చేసి, బంగారం, నగదు, బైకు చోరీ చేశారు. కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు బస్వాపూర్ గ్రామంలోని పగడాల తిరుపతి ఇంటి వెనకాల నుంచి లోపలికి ప్రవేశించారు. గుర్తుతెలియని వ్యక్తులు కత్తులు చూపించి ఐదు తులాల బంగారం, లక్ష నగదు, ఒక బైకును దొంగలించారు. వీరిని అడ్డుకున్న ఇంటి యజమానులు పగడాల తిరుపతి, పగడాల స్వర్ణలతలను కత్తులతో దాడి చేయగా, స్వర్ణలతకు గొంతుపై స్వల్ప గాయాలయ్యాయి. వీరు ఇరువురు భూపాలపల్లిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరికి ఎలాంటి ప్రాణాపాయం లేదని ఎస్సై తెలిపారు. డాగ్స్ స్క్వాడ్, ఇంటలిజెన్స్ డిపార్ట్ మెంట్ రంగంలోకి దిగినట్టు పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని, ఆసుపత్రిలోని బాధితులను భూపాలపల్లి ఓఎస్డీ బోనాల కిషన్, కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సీఐ ఈఊరి నాగార్జున రావు, ఎస్ఐ మ్యాక అభినవ్ సందర్శించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## ప్రతి పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుడిని నియమించాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** ప్రతి ప్రాథమిక పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు. నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయుడు బత్తుల రవీందర్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ప్రముఖ హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. భారత హాకీ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసి తన జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహించేంతగా క్రీడా జగత్తును హిమాలయ పర్వతమంతా ఎత్తున నిలిపిన ఆ క్రీడా దిగ్గజం యాదిలో జోహార్లు అని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, శారీరక, మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. క్రీడలలో రాణించిన వారికి ప్రపంచంలో, దేశంలో ,రాష్ట్రంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. కాబట్టి దేశంలో మంచి క్రీడాకారులను తయారు చేయడానికి ప్రాథమిక స్థాయి నుండి క్రీడలు విద్యార్థులకు నేర్పించవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు బత్తుల రవీందర్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం కూడా ఈరోజు జరుపుకుంటున్నామని తెలిపారు. గ్రాంథిక భాషలో ఉన్నటువంటి భాషను సాధారణ భాషలోకి మార్చిన గొప్ప వ్యక్తి గిడుగు రామ్మూర్తిని అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా వలంటీర్లు బాబురావు, పరిశవేణి జ్యోతి, అంగన్వాడీ టీచర్ నందిపాటి సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ఎఫ్ఐఆర్ లను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పోలీసు అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉంచుకోవాలన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్ ను సందర్శించారు. పోలీస్ సబ్సిడరీ కాంటీన్ లో తక్కువ ధరకు లభించే నిత్యావసరాల వస్తువులు పోలీస్ సిబ్బంది ఉపయోగించుకోవాలన్నారు. పక్కనే ఉన్న పోలీస్ మినరల్ వాటర్ ప్లాంట్ ను సందర్శించారు. అనంతరం స్టేషన్ లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి స్థితి గతులను తెలుసుకొని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ, బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రశీదు అందించాలని ఎఫ్ఐఆర్ ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని రిసెప్షన్ డ్యూటీస్ లో ఉన్న వారు ఫిర్యాదుదారుడి పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, పోలీస్ స్టేషన్ కు వస్తే న్యాయం చేకూరుతుందనే విధంగా పని చేయాలని తెలియజేశారు. నేర పరిశోధనలో ఇన్వెస్టిగేటివ్ అధికారి సాక్షాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని, గ్రామంలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్ అధికారికి తెలియజేయాలని బాధిత వ్యక్తులు ఫిర్యాదు నిమిత్తం పోలీస్ స్టేషన్ కు వస్తే వారి సమస్యను విని వారికి న్యాయం చేస్తామనే నమ్మకం కలిగేలా ప్రవర్తించాలని ఎస్పీ తెలియజేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో గల నమోదు కాబడని, వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది, సమస్యలను అడిగి తెలుసుకొని పోలీస్ ఉద్యోగం అనేది భాద్యతతో కూడుకున్నదని క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, డీసీఆర్ బీ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ, రూరల్ ఎస్ఐ దీపిక, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోచమ్మ బోనాల జాతరలో ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** ప్రతి సంవత్సరం శ్రావణ మాసం చివరి గురువారం రోజున ఎంతో వైభవంగా నిర్వహించే 31వ డివిజన్ న్యూ శాయంపేట పోచమ్మ తల్లి బోనాల జాతరలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి , నాయిని నీలిమ రెడ్డి సతీసమేతంగా పాల్గొని న్యూ శాయంపేట సర్కిల్ నుంచి కొబ్బరికాయ కొట్టి అమ్మవారి రథాన్ని ప్రారంభించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతరలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ తల్లి దీవెనలు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పద్మశాలి కుటుంబానికి చేయూతనివ్వండి

## శ్మశాన వాటికలోనే నిరుపేద కుటుంబం

## ఇల్లు లేదు.. చేతిలో చిల్లి గవ్వ లేదు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక కుమార్ పల్లికి చెందిన ముడతనపల్లి నవీన్ ది నిరుపేద పద్మశాలి కుటుంబం. రేక్కాడితే గాని డొక్కాడని ఈ కుటుంబం కరీంనగర్ లో సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తూ జీవించేది. వీరికి కుమార్తె, కుమారుడు ఉండగా. కుమార్తె ఆరోగ్య పరిస్థితి చాలా దయనీయం.. రోజు 4 ఇన్సులిన్ ఇంజక్షన్లు చేసుకుంటే గాని రోజు గడవని పరిస్థితి.. షుగర్ లెవెల్స్ అంత తీవ్రంగా ఉండడంతో రోజు ఇంజక్షన్స్ చేసుకోవాల్సిన పరిస్థితి... జీతం వస్తేనే బతికే ఈ కుటుంబంలో నెలకు కూతురి మందుల ఖర్చు వేల రూపాయలు ఉంటుంది.. అయినా నెట్టుకొస్తున్న తండ్రికి భార్య మరణం తీవ్ర మనస్థాపానికి గురిచేసింది. బ్రెయిన్ స్ట్రోక్ తో భార్య ఇటీవల చనిపోగా చేతిలో చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో అయిన వాళ్ల సహాయంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇల్లు లేదు.. చేతిలో డబ్బులు లేవు.. చేసేది ఏమీ లేక గత ఐదు రోజులుగా సమ్మయ్య నగర్ లోని మాడ్రన్ శ్మశాన వాటిక లోనే ఉంటూ కర్మకాండలు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఆ కుటుంబానికి నెలకొంది. హృదయ విదారకంగా ఉన్న ఈ ఘటన పద్మశాలి కులస్థులను కలచి వేస్తోంది.. మనం మనకు తోచిన విధంగా సహాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలుద్దాం... కుల ఐక్యత చాటుదాం ! నిరుపేద పద్మశాలి కుటుంబానికి అండగా నిలబడి ఆదుకుందాం. మీకు తోచిన సహాయం తో వచ్చినా అమౌంట్ ఆ కుటుంబ పోషణ, కూతురి వైద్య ఖర్చులకు ఉపయోగపడేలా సహాయం చేద్దామని కోరారు. మీరు పంపించే అమౌంట్ 9441066905(సట్కూరి సంతోష్ రాజ్) ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ కి పంపించగలరని పలువురు కోరుతున్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మను కలిసిన జిల్లా అధికారులు





**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మను గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సి.సురేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పద్మాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని లింగగిరి గ్రామ మాజీ సర్పంచ్ చీకటి పెద్దయ్య మరణించగా విషయాన్ని తెలుసుకున్న వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మాధారపు భాస్కర్, మాజీ సర్పంచ్ భద్రు నాయక్, మాజీ సర్పంచ్ చంద్రయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చిందం కుమార్, రవి నాయక్, మాధారపు చరణ్, గణేష్, రాజు, చిన్న సోమయ్య, తాడేం ప్రభాకర్, మల్లం వేణు, చేరాలు, కుక్కల అశోక్, ప్రణయ్, రఘు, ప్రవీణ్, రామకృష్ణ, ప్రశాంత్, యకాంతం, రాజు, కార్తీక్, అరుణ్, రాకేష్, అఖిల్, శేఖర్, అజయ్, ప్రేమ్, కరుణాకర్, అనిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భర్తకు రెండో వివాహం చేసిన భార్య



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తన భర్తను ఓ యువతి మానసిక వికలాంగురాలు, ఇష్ట పడడంతో ఓ భార్య దగ్గరుండి తన భర్తకు రెండో వివాహం జరిపించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో చోటు చేసుకుంది. సురేష్ సరితలకు గత కొన్ని ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరి ఇరువురికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన లాకా పద్మ-వీరాస్వామి దంపతుల చిన్నకూతురు సంధ్యను చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన దాసరి వెంకన్న కలమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు సురేష్ ల వివాహం మంగళ వాయిద్యాలు వేద పండితుల మంత్రోచ్చారణలు బంధు మిత్రుల నడుమ వరుడికి ద్వితీయ వివాహం అట్టహాసంగా జరిగింది. ఈ వివాహ వేడుకను సురేష్ భార్య సరిత దగ్గరుండి జరిపించడమే కాకుండా ఆహుతులను ఆహ్వానించారు. ఈ వివాహానికి పెద్దగా భార్య సరిత వ్యవహరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ అరుదైన వివాహం జిల్లాలో చర్చనీయాంశమైంది.

# కాలు విరిగిందని వెళ్తే ప్రాణం పోయింది




**వరంగల్ వాయిస్, దామెర :** ముచ్చర్ల నాగారానికి చెందిన హరిప్రసాద్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో కాలుకు ఫ్రాక్చర్ అవ్వడంతో ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో చేరాడు. ఆస్పత్రిలో కాలుకు చేసిన సర్జరీ ఫెయిల్ అవ్వడంతో మళ్లీ సర్జరీ చేయగా ఆ సర్జరీ కూడా ఫెయిల్ అవ్వడం వల్లే హరిప్రసాద్ చనిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు. చనిపోయిన విషయం చెప్పకుండా డబ్బుల కోసం ఇంకా సర్జరీ చేస్తున్నామని ఠాగూర్ సినిమా సీన్ రిపీట్ చేసి, ఆస్పత్రి దగ్గర భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకున్నారని కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై ఎన్ఎస్ఆర్ హస్పిటల్ యాజమాన్యం స్పందిస్తూ రోగి మృతికి హస్పిటల్, వైద్యుల నిర్లక్ష్యం ఏమీ లేదని తెలిపారు. కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ చైర్మన్ ఎన్.సంపత్ రావు పేర్కొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన వన్నాల వెంకటరమణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా వరంగల్ మహానగరానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు. అదేవిధంగా వారితో చర్చించుకుంటూ, ఓరుగల్లు అన్నది కాకతీయుల కట్టడాలకు నిదర్శమని, హైదరాబాద్ తర్వాత మరొక అతిపెద్ద మహానగరం ఓరుగల్లని తెలిపారు. ఇది ఒక ప్రత్యేకమైన పర్యాటక కేంద్రమని, ఇక్కడ వేయి స్తంభాల గుడికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు కలదని, ఈ నగరాన్ని చాలామంది పర్యటించే విధంగా చూడాలని, ఇంకా అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలని, వారు గవర్నర్ కు తెలియజేశారు.

## దేశ భాషలందు తెలుగు లెస్సా



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** తెలుగు భాష దినోత్సవాన్ని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు పండిట్ లు జోన్నకుటి కమల, బిచ్చు నాయక్ పాఠశాల వకృత్వ, నృత్య, పద్యాలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. తెలుగు భాష ఔన్నత్యాని విద్యార్థులను వివరిస్తూ.. ద్రావిడ భాష వాడుక భాషోద్యమానికి ఆద్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి విశిష్ట సేవలకు గుర్తుగా మాతృ సంభాషిని తెలుగు భాష దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహా రావు, కృపాకాంత, సమిత, అనిత, వసంత రాణి, మాలతి, శేషు కుమారి, మంజులత, సోమనబోయిన శ్రీనివాస్, సాహెబ్ అలీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో ప్రపంచ తెలుగు భాషా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, తెలుగు భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాలను విద్యార్థులు తెలుగు భాషపై చార్టులను ప్రదర్శించారు. తెలుగు భాష గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు అలుగోజు వీరాచారి, చేరాలు, వెంకటేశ్వర్లు, గీత, సృజన. తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన డాక్టర్లు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంగా విచ్చేసిన తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్ వర్మను గురువారం తెలంగాణ పల్లె దవఖాన డాక్టర్ అసోసియేషన్ డాక్టర్స్ డా.అరుణ్ కుమార్, డా.మహేందర్, డా.సురేష్ తదితర వైద్య బృందం విష్ణుదేవ్ వర్మను పుష్పగుచ్చంతో సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్స్ మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ఎం) లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులకు 60:40 ప్రాతిపదికన జాతీయ, రాష్ట్ర శాలరీ ఇవ్వవలసిందిగా, సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వాల్సిందిగా, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు.

## బోర్డు మీటింగ్‌లో టేస్కాబ్ చైర్మన్ మార్నేనీ



**వరంగల్ వాయిస్, అహ్మదాబాద్ :** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ నగరంలో గుజరాత్ రాష్ట్ర సహకార వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జరిగిన 175వ నేషనల్ కో-ఆపరేటివ్ అగ్రికల్చర్, రూరల్ డెవలప్ మెంట్ బ్యాంక్ వార్షిక మహాజన సభలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజరాత్ రాష్ట్ర సహకార వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ చైర్మన్ డొలర్ వి కొచ్చున్ టేస్కాబ్ చైర్మన్ రవీందర్ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానూసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో ఏకలవ్య మోడల్ స్కూల్ నమలపాడు, బయ్యారం, మహబూబాబాద్ జిల్లాలో ఈ షీ టీమ్ అవగాహన కార్యక్రమంలో బయ్యారంసీఐ రవి కుమార్, బయ్యారం ఎస్సై తిరుపతి, షీ టీమ్ ఏఎస్ఐ ఆనందం పాల్గొని షీ టీం సేవలను వివరిస్తూ విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని, వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దన్నారు. అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుంచి వచ్చినటువంటి తెలియని లింకులను ప్రెస్ చేయవద్దని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100, షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని, ఆడవాళ్లు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టీ-సేఫ్ యాప్ (ట్రావెల్ సేఫ్)ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని సూచించారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలని, సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసు కోవాలని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఒక వేళ సోషల్ మీడియాలో హరాస్మెంట్, సైబర్ క్రైమ్ కు గురైతే తక్షణమే షీ టీమ్ కానీ, పోలీసులకు కానీ సంప్రదించాలని తెలిపారు. షీ టీమ్ కు కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ వివరాలు గొప్యంగా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కు రాలేని పక్షంలో షీ టీమ్ సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని తెలిపారు. కాబట్టి ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్సాప్ నంబర్స్ 8712656935, 7901142009 లకు తెలిపితే తగిన చర్య తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో కళ జాగృతి బృందం సతీష్, తిరుపతి, జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ అశోక్ కుమార్, వైఎస్ ప్రిన్సిపాల్ ధనరాజ్ పాల్గొన్నారు.

# గిద్దె గళం ఆధ్వర్యంలో గద్దర్ అవార్డ్స్

### రేపు తొర్రూరులో పురస్కారాల ప్రదానం



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** ప్రజా యుద్ధనౌక కామ్రేడ్ విట్టల్ రావు ( గద్దర్ ) ప్రథమ వర్థంతిని పురస్కరించుకొని రేపు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ప్రజా గాయకుడు గిద్దె రామ నరసయ్య ఆధ్వర్యంలో గిద్దె గళం గద్దర్ అవార్డ్స్ పేరుతో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రాష్ట్రంలో ఉన్న కవులు, కళాకారులు మేధావులకు గద్దర్ పురస్కార అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సన్మానించడం జరుగుతుంది. ఈ సందర్భంగా రామంచ భారత్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో సినిమా ఇండస్ట్రీలో ఇచ్చిన నంది అవార్డ్స్ కు బదులుగా గద్దర్ పురస్కార అవార్డును ఇస్తామని సంచలన ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డు మహోత్సవానికి తెలంగాణ నలుమూలల నుంచి కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, ప్రజా సంఘాల ఉద్యమ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవ కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, తెలంగాణ హమాలీ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ సామ్రాజ్యం, ప్రముఖ చిత్రకారుడు డప్పు వరల్డ్ గిన్నిస్ రికార్డు అవార్డు గ్రహీత అంబాల ప్రభు, మహిపాల్ యాదవ్, ప్రముఖ గాయకులు రొంటాల మొగిలి, ప్రముఖ డప్పు వాయిద్య కరుడు జీడి సుధాకర్, శీను, రేపు మోహన్ , ఈదునూరు లక్ష్మణ్, డాక్టర్ తిరుపతి, పోతారపు అశోక్, అంబాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (హెచ్143) సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కాజీపేట మీడియా పాయింట్ లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ అధ్యక్ష, కార్యదర్శులు బత్తిని రాజేందర్ గౌడ్, కట్కూరి రవికుమార్ లు సభ్యత్వ నమోదు రశీదులు పాత్రికేయులకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత్రికేయులంతా సభ్యత్వ నమోదు స్వీకరించి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం ఉమ్మడి జిల్లా కోశాధికారి బుర్ర శ్రీనివాస్ గౌడ్, స్థానిక పాత్రికేయులు మట్టాడ సదానందం, వెంకట్, రంజిత్, శ్యాం కుమార్, శ్రీహరి, బుర్ర స్వప్న, సదానందం, సుకుమార్, శ్రీనివాస్, షాకీర్, సుదర్శన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థులు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** వారధి ఫౌండేషన్, విద్యాశాఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా స్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలను గురువారం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏ.సాత్విక, డి.అక్షిత వరంగల్ జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరికి గైడ్ టీచర్లుగా సైన్స్ ఉపాధ్యాయులు పిన్నింటి బాలాజీ రావు, జి.సుందర్ వ్యవహరించారు. వీరిని డీఈఓ అభినందించి సర్టిఫికెట్ తో సత్కరించారు. విద్యార్థులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, పోటీలలో పాల్గొంటేనే విజయాలకు దారి దొరుకుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు పాఠ్యేతర కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొనాలని, అందుకు ఉపాధ్యాయులంతా సహకరించాలని, పోటీ ప్రపంచంలో తగిన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని డీఈఓ జ్ఞానేశ్వర్ కోరారు. వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని, మట్టిలో మాణిక్యాలుగా వెలుగొందుతున్నారన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలలో వరంగల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ముందంజలో ఉంటున్నారని పలు ఉదాహరణలు వివరించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందంజలో ఉండాలంటే సైన్స్ ప్రయోగాలను విద్యార్థి దశ నుంచే చేయాలని, వివిధ రకాల పోటీలలో పాల్గొంటే పోటీ తత్వం అలవడుతుందని తెలిపారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లో మొదటి స్థానంలో పొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలో పాల్గొన్నారు. ఒక్కో గ్రూపులో 2-3 విద్యార్థులకు అనుమతి ఇచ్చారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర స్థాయిలో సెప్టెంబర్ మూడవ వారంలో పోటీలు నిర్వహించనున్నారని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బహుమతి పొందిన వారికి ఒక్కో అంశంలో ప్రథమ బహుమతి రూ.36 వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, తృతీయ బహుమతి రూ.27 వేలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, శంభునిపేట ఉన్నత పాఠశాల హెచ్ఎం శారదాబాయి, జడ్జిలుగా నాగేశ్వరరావు, అనుపమ, రవికుమార్, సురేష్ బాబు, శ్రీనివాస్, తాటిపాముల రమేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా 13 మండలాల నుండి మొదటి స్థానం పొందిన విద్యార్థులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలి

## సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 42 లక్షల రైతు కుటుంబాలకి 31 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి ప్రతీ రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని, ఎలాంటి షరతులు లేకుండా అట్టడుగున్న రైతుకు రుణమాఫీ అందించాలని, రైతు రుణమాఫీ రైతు భరోసా సాధించేవరకు రైతాంగం ఐక్యమత్యంగా ఉద్యమించాలని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపునిచ్చారు. గురువారం మహబూబాబాద్ మండలం అమనగల్ సిండికేట్ బ్యాంక్ వద్ద సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని, రైతు భరోసా కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా సంపూర్ణంగా అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని సన్న, చిన్న కారు రైతులందరికీ రుణమాఫీ అమలు చేస్తామని చెప్పినమాట అసంపూర్తిగా అమలు చేసిందన్నారు. కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అందిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దాన ప్రకారం తన చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలంటే అట్టడుగున ఉన్న రైతుకు రుణమాఫీ అందించాలని, రైతు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సుమారు 60 శాతం మంది రైతులకు రుణమాఫీ అమలుకాలేదన్నారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ రైతు మెడలో ఉరితాళ్లు వేసే విధంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. పోరాడి రైతులు చట్టాలు రద్దు చేసుకున్నారని చెప్పారు. 2020 సంవత్సరంలో కేంద్ర బీజేపీ సర్కార్ విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి రైతు మోటార్లకు మీటర్లు బిగించాలని యోచిస్తుందన్నారని, బీజేపీ రైతాంగ వ్యతిరేక విధానాలకు పై సంఘటితంగా రాజకీయాలకతీతంగా ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ జోగ్యనాయక్, నాగవెల్లి సురేష్, మంఖ్య క్రిస్ట్, గూగులోతు చందు తులసియా, పూజారి వెంకటయ్య, లూనావత్ మంతి, లాకావత్ వీరన్న, లక్ష్మి, అంగిరేకుల పూలమ్మ, ఇస్లావత్ రంగమ్మ సేవ, లక్ష్మి, అలివేలు, రమేష్ పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికులకు ప్రమోషన్ కల్పించాలి

### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యుత్ శాఖలోని ఆర్టిజన్ కార్మికులను ప్రమోషన్ కల్పించాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు జి.ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం బాలసముద్రంలోని ఏకశిలా పార్కులో విద్యుత్ కార్మికుల సమావేశం జరుగుతున్న విషయం తెలుసుకొని పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సంస్థలోని ఆర్టిజన్ కార్మికులను గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3, గ్రేడ్-4 లుగా విభజించారు కానీ, వారికి ప్రమోషన్స్ కల్పించడం లేదన్నారు. విద్యుత్ శాఖ నిబంధనలు పాటించకుండా విభజించి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల సవరణలో కూడా అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ ఈబీ రూల్స్ వర్తింప చేసి ప్రమోషన్స్ కల్పించి వారి వేతనాల్లో కూడా మార్పు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్నీల్యాండ్‌లో జాతీయ క్రీడా దినోత్సవం



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ ఇ-టెక్నో పాఠశాలలో మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఎంతో అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన ధ్యాన్ చంద్ చిత్రపటానికి పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ముఖ్య సలహాదారులు విద్యార్థులను ఉద్దేశించి ఎవరైతే ఆటలకు దగ్గర అవుతారో వారు రోగాలకు దూరం అవుతారని, ప్రతి రోజు ప్రతి ఒక్కరు శారీరకంగా శ్రమ పడాలని, దాని కోసం వాకింగ్, రన్నింగ్ చేయడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి విద్యార్థి మీకు నచ్చిన ఆటలో ఎదిగి మన దేశానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.శోభారాణి, డైరెక్టర్లు దయ్యాల రాకేష్, భాను, దయ్యాల దినేష్ చందర్ పాల్గొన్నారు. ఈ క్రీడా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడానికి కృషిచేసిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ బి.రాజ్ కుమార్, ఎం.తిరుపతిరెడ్డి, టి.శ్రీనివాస్, బి.సునీతలను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** పేద ప్రజలకు సంక్షేమ పాలనే ప్రభుత్వ లక్ష్యమని రేవూరి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పరకాల టౌన్, మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ.15 లక్షల 1740 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 39 మంది లబ్ధిదారులకు రూ. 11 లక్షల 87500 విలువ గల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని, గతంలో ఎమ్మెల్యే, ఎంపీల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని, నేడు లబ్దిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందన్నారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేశామన్నారు. ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం కళ్యాణలక్ష్మి పథకం ద్వారా 874 మంది లబ్ధిదారులకు రూ.8 కోట్ల 75 లక్షల ఒక వేయి184 విలువ గల చెక్కులు పంపిణీ చేశామని, అలాగే 609 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి 93 లక్షల 61వేల 600 విలువ గల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. మొత్తం 1,483 మంది లబ్ధిదారులకు రూ.10 కోట్ల 68 లక్షల 62 వేల 984 విలువ గల చెక్కుల పంపిణీ చేసామన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత 10 సంవత్సరాల బీఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని మండిపడ్డారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతి పేదవాడిని ఆదుకోవాలనే సంకల్పంతో...గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేసి అందించిన సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## టెలి సినిమా పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండలం కేంద్రంలో గురువారం టెలి సినిమా పరివర్తన పోస్టర్ ను ధర్మసాగర్ మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు. సినీ నటుడు నిర్మాత సామ్రాట్ విక్రమ్, సినీ దర్శకుడు ఎమ్మెస్ వాసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సినీ నిర్మాత సామ్రాట్ విక్రం మాట్లాడుతూ షూటింగ్ అతి త్వరలో ప్రారంభం కానుందని, ఒక మంచి కథతో సమాజానికి ఒక మంచి సందేశం ఈ టెలి ఫిల్మ్ ఇస్తుందని తెలిపారు. కొన్ని కీలకమైన సన్నివేశాలు ధర్మసాగర్ లో చిత్రీకిస్తునామని, ఈ టెలి సినిమా ఎన్ఎస్ కే ప్రొడక్షన్ అధినేత నటుడు సామ్రాట్ విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ఎమ్మెస్ వాసు, సింగర్ తిలక్, మాజీ సర్పంచ్ శరత్ చంద్ర ప్రసాద్, రాయుళ్ల సాంబరాజు, గుండె జగదీష్ బాబు, ఎండీ ముజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు

**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల కేంద్రంలో ఈ వారం రోజుల నుంచి గ్రామదేవతలైన అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో అమ్మవార్లను పూజిస్తూ తమ కుటుంబాలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారిని పూజించి నైవేద్యం సమర్పించారు. కనకదుర్గమ్మ, నల్ల పోచమ్మ, పోచమ్మ తల్లికి నిన్న రోజున యాదవ సంఘం మహిళలు ఘనంగా బోనాలు సమర్పించారు.

## పోలీస్ చట్టాలపై పట్టు సాధించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శిక్షణ సమయంలోనే పోలీస్ చట్టాలపై పట్టు సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం మడికొండ లోని పోలీస్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్లకు పోలీస్ చట్టాలను బోధించే తరగతి గదులను సందర్శించి అధికారులు భోధన పద్దతి పరిశీలన చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ కొద్ది సేపు ముచ్చటించి ఇప్పటి వరకు అధికారులు భోధించిన అంశలపై ట్రైనీ కానిస్టేబుళ్ళని కమిషనర్ ప్రశ్నలు అడిగారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ భోధనకు సంబందించి ప్రతి అంశంపై పట్టు ఉండాలని, తద్వారా విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే సమస్యలను సులభంగా అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ జితేందర్ రెడ్డి, రమణబాబు, ఇండోర్, అవుట్ డోర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఉమ్మడి వరంగల్ జిల్లా టెన్నికాయిట్ బాల బాలికల ఎంపిక పోటీలు



**వరంగల్ వాయిస్, హనుమమకొండ :** సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 3 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ క్రీడా పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలుర బాలికల ఎంపిక పోటీలు జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో గురువారం ఎంపికలు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 50 మంది బాలికలు, 50 మంది బాలురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యక్షతన జరగగా వరంగల్ జిల్లా కార్యదర్శి గోకారపు శ్యాం కుమార్, హనుమకొండ జిల్లా కార్యదర్శి అల్వాల రాజకుమార్, కోశాధికారి జహూర్, పీడీ నరసయ్య, పీఈటీలు శ్రీధర్, సరిత, కావేరి, నిర్మల, భాస్కర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



- గడ్డం కేశవమూర్తి



# జయపాల్ సేవలు గుర్తించాలి

**పేదల పక్షపాతి.. అణగారిన కులాలకు అభ్యుదయవాది.. అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన నిస్వార్థ సేవకుడు.. ఎస్సీ సామాజిక వర్గం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన నేత.. నిర్బంధాలు, వేధింపులకు ఎదురొడ్డి ప్రజాక్షేత్రంలో గెలిచి నిలిచిన నాయకుడు ఒంటేరు జయపాల్. పీపుల్స్ వార్ నక్సలైట్లు కిడ్నాప్ చేసి పదవికి రాజీనామా చేయించి..తన వాహనానికి నిప్పు అంటించినా బెదరని ప్రజా నాయకుడు. ప్రజలనుంచి ఆయనకు వచ్చిన మద్దతుతో ఆ రోజు నక్సల్స్ జయపాల్‌ను క్షేమంగా విడిచిపెట్టారు.**

ఉమ్మడి వరంగల్ జిల్లా శాయంపేట మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో 1950లో జన్మించిన జయపాల్ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని చెప్పడంతోపాటు ఆచరణలో అమలు చేసి చూపించాడు. ప్రతి ఎమ్మెల్యేకు హనుమకొండలో సొంత ఇళ్లు ఉంటుంది. కాని రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ఆయనకు ఇప్పటికీ సొంత కారు, హనుమకొండలో సొంత ఇళ్లు లేకపోవడం ఆయన నిజాయితీకి అద్దం పడుతోంది. ప్రభుత్వం నుంచి వచ్చే పెన్షన్ తోనే ఆయన జీవనం గడుస్తోంది. ఆయన ఎటు వెళ్లాలన్నా సాధారణ ప్రయాణికుడిగా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. అంతటి ఘన చరిత్ర ఉన్న నాయకుడిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విస్మరించింది. ఇప్పటికైనా కేంద్రం స్పందించి సమర్థత కలిగిన జనం మనిషి జయపాల్‌కు గవర్నర్ పదవి ఇచ్చి గౌరవించాలని ప్రజలు కోరుతున్నారు.

## అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడు..

ఉమ్మడి వరంగల్ జిల్లా శాయంపేట మండలం గట్లకానిపర్తికి చెందిన ఒంటేరు జయపాల్ ఎంఏ., ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. న్యాయవాది వృత్తి చేపట్టి ఎన్నో కేసులు వాదించారు. ఈ క్రమంలో ఆయనకు జూనియర్ జడ్జీగా అవకాశం వచ్చినప్పటికీ ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయాలనే భావనతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. పరకాల సమితి ప్రెసిడెంట్ గా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ప్రజా క్షేత్రంలోనే ఉంటూ ఆ తర్వాత బీజేపీలో చేరారు. పరకాల నియోజకవర్గం నుంచి 1985, 1989లో రెండు సార్లు ఎమ్మెల్యేగా వరుసగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2014 ఎన్నికలకు ముందు హనుమకొండ జనరల్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. వరంగల్ రిజర్డ్వ్ స్థానం నుంచి మరోసారి ఎంపీగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆయన పార్టీలో అన్ని పదవులను అనుభవించారు. దక్షిణ భారతదేశంలోని ఎస్సీ కమ్యూనిటీ నుంచి బీజేపీలో ఎమ్మెల్యేగా ఎన్నికైన ఏకైక అభ్యర్థి జయపాల్ కావడం విశేషం.. న్యాయవాద వృత్తిలో విశేష అనుభవం కలిగిన ఆయనకు గవర్నర్ పదవి కట్టబెట్టాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోంది.

## నక్సల్స్ కిడ్నాప్ చేసినా..

ఒంటేరు జయపాల్ రాజకీయాల్లో అడుగు పెట్టినప్పటి సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నక్సల్స్ ప్రభావం అధికంగా ఉంది. అయినా వెనకడుగు వేయలేదు. పైగా ఆయన బీజేపీలోనే ఉన్నారు. ఆయనకు ముప్పు ఉందని తెలిసినా.. ప్రజల్లో ధైర్యంగా తిరిగారు. అయితే, ఆయన న్యాయవాది నుంచి న్యాయమూర్తిగా అవకాశం వచ్చినప్పటికీ వాటిని కాదనుకొని రాజకీయాల్లోకి వచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచారు. నక్సల్స్ ఎజెండాతో జయపాల్‌ను కిడ్నాప్ చేసి ప్రభుత్వం ముందు కొన్ని షరతులు పెట్టారు. తమ డిమాండ్లను నెరవేర్చకుంటే జయపాల్‌ను చంపేస్తామని ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. కానీ, ప్రభుత్వం వారి డిమాండ్లను పట్టించుకోలేదు. ఆయన కిడ్నాప్‌పై ప్రజల నుంచి పెద్దఎత్తున నిరసనలు, ఆగ్రహం వ్యక్తమైంది. తనను బేషరతుగా విడుదల చేయాలని పార్టీలకతీతంగా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. ప్రజల నుంచి జయపాల్‌కు మద్దతు వెల్లువెత్తడంతో చివరికి ఆయనను పీపుల్స్ వార్ నక్సలైట్లు ప్రాణాలతో సురక్షితంగా విడిచిపెట్టారు. అయితే, ఆయనతో బలవంతంగా రాజీనామా చేయించారు. ఆయన వాహనం సైతం కాల్చి బూడిద చేశారు. అయినా.. ధైర్యంగా ఉన్నారు. ఈ సంఘటన జరిగిన కొంత కాలం తర్వాత ఆయన పార్టీలో నామినేటేడ్ పోస్ట్ కోసం ప్రయత్నించినా.. పార్టీ స్పందించలేదు. దీంతో ఆయన కొంత నిరాశకు గురయ్యారు.



## అణిచి వేస్తున్న సామాజిక వర్గం..

జయపాల్‌ది మాల సామాజిక వర్గం.. ఆయనకు గవర్నర్ పదవికి కావాల్సిన అర్హతలు ఉన్నాయి. న్యాయవాది నుంచి న్యాయమూర్తిగా కూడా అవకాశం వచ్చింది. కానీ రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని ఆ పదవిని తృణప్రాయంగా వదులుకున్నారు. న్యాయమూర్తిగా కొనసాగి ఉంటే ఇప్పుడు హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నత స్థానం దక్కేది. కానీ, ఆయన మాత్రం అలా స్వార్థంగా ఆలోచించలేదు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చారు. ఎస్సీ సామాజిక వర్గం నుంచి వచ్చినప్పటికీ ఇక్కడ ఆయనది మాల సామాజిక వర్గం.. అయితే ఎస్సీ సామాజికవర్గంలోని కొంతమంది మాదిగలు అడ్డుకోవడంతో జయపాల్ ఎదుగుదలకు ఆటంకం కలుగుతోంది. ఇటీవల బీజేపీ ఎస్సీ వర్గీకరణ అంశంపై అనుకూలంగా ఉండటం.. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడంతో బీజేపీలో తనకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అన్ని పదవులకు సమర్థుడు**

**ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలుపు..**

**రెండుసార్లు ఎంపీగా పోటీ**

**అయినా అతి సామాన్య జీవనం**

**ఇప్పటికీ బస్సుల్లోనే ప్రయాణం**

**నక్సల్స్ కిడ్నాప్ చేసినా ప్రజల మద్దతుతో సురక్షితంగా బయటకు..**

**రాజకీయాల్లో తనదైన ముద్ర..**

**గవర్నర్ పదవిచ్చి గౌరవించాలంటున్న జనం**



## గవర్నర్ పదవి ఇస్తే గౌరవం..

ఒంటేరు జయపాల్ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నా.. తన అభ్యర్థిత్వాన్ని కొంతమంది కావాలనే వ్యతిరేకించారనే వాదనలు ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో బీజేపీ పనితీరుపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు జిల్లాలో పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్ఠానానికి సూచనలు చేస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారు. ఇంతచేసినా.. తనకు పార్టీలో కనీసం నామినేటెడ్ పదవిని ఇవ్వాలని కోరుతూ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్‌కి విన్నవించినా.. ఎలాంటి స్పందన లేదు. ప్రస్తుత కేంద్ర మంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డికి తమకు నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఆయనను రిజర్వ్ కోటాలో గవర్నర్ పదవికి ఎంపిక చేయాలని ప్రజల నుంచి డిమాండ్ వినిపిస్తోంది.

# ఓటర్లు, పోలింగ్ స్టేషన్ల జాబితా రూపొందించాలి

**ఎన్నికల సిబ్బందిని గుర్తించాలి**

**రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి**

**జీపీ ఎన్నికలపై స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్**






**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రామ పంచాయతీల వారీగా ఓటర్లు, పోలింగ్ స్టేషన్ల జాబితాను రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై గురువారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీపీఓలతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వరంగల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనికి మాడ్యుల్ ఉందని, దాని ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఓటర్ జాబితా తయారీ, మ్యాపింగ్ పనులు చేసేందుకు ప్రతి మండలంలో డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్, ఇంటర్నెట్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని సూచించారు. అన్ని మండలాల్లో కావాల్సిన అధికారులు, సిబ్బంది ఉన్నారో లేదో తెలుసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చిన ఓటర్ జాబితాకు అనుగుణంగా గ్రామాల వారీగా సిద్ధం చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 600-650 మంది ఓటర్లు ఉండేలా చూసుకోవాలని, ఓటర్లను బట్టి కేంద్రాలను సిద్ధం చేయాలని సూచించారు. గత ఎన్నికల సందర్భంగా ఎదురైనా సమస్యలు గుర్తించాలని, మరోసారి రాకుండా చూడాలని ఆదేశించారు.

**ఓటర్ జాబితా ప్రదర్శన..**

వార్డుల వారీగా రూపొందించిన ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 6న అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించాలని పార్థసారథి సూచించారు. సెప్టెంబర్ 9న జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలతో జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు, 10న ఎంపీడీఓల ఆధ్వర్యంలో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులను సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు స్వీకరించాలని, ఆర్డీవోల ఆధ్వర్యంలో వాటిని చేపట్టాలని సూచించారు. అభ్యంతరాలను సెప్టెంబర్ 19 లోగా జిల్లా పంచాయతీ అధికారి ద్వారా పూర్తి చేయాలని, పూర్తి స్థాయి వార్డులు, ఫొటోలు, ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 21వ తేదీన అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించాలని ఆదేశించారు.

**ప్రావీణ్యకు ప్రశంసలు..**

ఓటర్ల జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల వివరాలు ఎప్పటికపుడు అప్డేట్, రూపొందించడంలో ఉత్తమ ప్రతిభను చూపిచిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ప్రశంసించారు. జిల్లాలో 208 గ్రామపంచాయతీలుఉండగా మొత్తం మెర్జింగ్ ప్రక్రియ 85 శాతం పూర్తి అయిందని, మిగతా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3, 73, 900 మంది ఉన్నారని వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.

**80శాతం పూర్తి..**

వరంగల్ జిల్లాలో 325 గ్రామపంచాయతీలు ఉండగా మొత్తం మెర్జింగ్ ప్రక్రియ 80 శాతం పూర్తి అయిందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. మిగతా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3.85 లక్షల మంది ఉన్నారని వెల్లడించారు.



# అత్యాచారం కేసులో రూ.10లక్షల పరిహారం

**దేశంలోనే అత్యధిక జరిమానా విధించిన వరంగల్ కోర్టు**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రెండో తరగతి చదువుతున్న బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుండగుడికి వరంగల్ జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం రెండవ అదనపు స్పెషల్ వరంగల్ న్యాయమూర్తి మనీషా శ్రావణ్ ఉన్నం గురువారం సంచలనాత్మకమైన తీర్పు ఇచ్చారు. ఇట్టి కేసు విచారణలో నేరం రుజువైనందునం సదరు ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.20 వేల జరిమానా విధించినారు. బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం చెల్లించే విధంగా భరోసా న్యాయధికారులకు సూచించారు. దీంతో దేశంలో అత్యధిక పరిహారాన్ని ప్రకటించిన న్యాయమూర్తిగా మనీషా శ్రావణ్ నిలిచినట్టు పీపీ మోకీల సత్యనారాయణ తెలిపారు. రామన్నపేట పరిసరాల్లో 2019 ఫిబ్రవరి 5న చర్చికి వెళ్లిన ఏడేండ్ల చిన్నారిపై ఓ వ్యక్తి చాక్లెట్ కొనిస్తానని మాయమాటలు మోటార్ సైకిల్ పై చెట్లపొదలలోకి తీసుకొని వెళ్లి బాలికపై లైంగిక దాడి పాల్పడ్డాడు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మర్రి వాసుదేవరెడ్డి వాదించగా కేసు విచారణలో ప్రత్యేక చొరవ తీసుకున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్ రఘును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డీసీపీ సెంట్రల్ జోన్ సలీమా, ఏసీపీ వరంగల్ నందిరాం నాయక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కార్పొరేటర్ తిరుగుబాటు

**శుక్రవారం జీడబ్ల్యూఎంసీ ఎదుట ప్రజా ధర్నా**

**అభివృద్ధి అటకెక్కడంపై ఆగ్రహం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహానగర పాలక సంస్థ పాలకులు, అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కార్పొరేటర్ తిరుగుబాటు బాహుట ఎగురవేశారు. నగరంలోని 40వ డివిజన్ లోని ప్రజలకు మౌలిక సదుపాయాలతో పాటు డివిజన్ అభివృద్ధి నోచుకోకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం జీడబ్ల్యూఎం ప్రధాన కార్యాలయం ఎదుట ఉదయం 10.30 గంటలకు రాజకీయాలకతీతంగా ప్రజా ధర్నా నిర్వహించేందుకు సిద్ధపడ్డారు. డివిజన్ సమస్యలపై జరుగుతున్న ధర్నాలో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి పిలుపునిచ్చారు. డివిజన్ లోని కుమ్మరి వాడ శ్మశాన వాటిక, కురుమ శ్మశాన వాటిక, ఉర్సు చెరువు శ్మశాన వాటికలు అధ్వానంగా ఉన్నాయని, మహానగర పాలక సంస్థ ఏర్పడినప్పటికీ రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేవని, ఇప్పటికీ మట్టి రోడ్లు దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. కొన్ని ప్రాంతాల్లో తాగు నీరు సకాలానికి రావడం లేదని, కొత్తగా ఏర్పడిన కాలనీలో పైపులైను, డ్రైనేజీ, రోడ్లు సరిగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కోతులు, కుక్కలతో ప్రజలు ఒంటరిగా తిరగలేక పోతున్నారన్నారు. రంగలీల మైదానంలో వాకర్స్ కు కనీస గ్రౌండ్, ఓపెన్ జిమ్ సౌకర్యములు లేవని, బీరన్న నగర్ లో డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని ఆరోపించారు. కరీమాబాద్ రజక వాడలో కంకర వేసి సీసీ రోడ్డు నిర్మాణం మరిచారని, ఉప్పరోని కుంట మంకీ ఫుడ్ కోర్ట్ పక్కన ఉర్సు ఎల్లమ్మ తాళ్ల మండవ వద్ద ప్రాంతంలో వెలసిన కొత్త గృహాలకు కనీస మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ముకుంద ఎస్టేట్ నుంచి అవంత హోటల్ వరకు 60 ఫీట్ల మాస్టర్ ప్లాన్ రోడ్ ను అమలుపరచకపోవడం, ఉప్పరోని కుంట వద్ద 10 ఫీట్ల బాక్స్ డ్రైన్ నిర్మాణానికి మార్కింగ్ ఇవ్వడంలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం, డీకే నగర్ లో రోడ్లు డ్రైనేజీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, పద్మశాలి కమ్యూనిటీ హాల్, సరి అయిన రోడ్లు, డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. వీటి పరిష్కారం కొరకు ప్రజలందరూ స్వచ్ఛందంగా శుక్రవారం నిర్వహించే జరుగు ప్రజా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు.

# మెడికల్ ఆఫీసర్‌కు తాఖీదులు

**పైడిపల్లి పీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**ఔషధాల జారీ వివరాల పరిశీలన**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ నగరంలోని పైడిపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పైడిపల్లి పట్టణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని, ఆరేపల్లి పట్టణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవలపై ఆరా తీశారు. పైడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు తాఖీదులు జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. యూపీహెచ్ సీలో అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న ఔషధాలు, వాటి రిజిస్టర్ లను పరిశీలించారు. తద్వారా పైడిపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఆశ వర్కర్ల గురించి ఆరా తీయగా వారు హెల్త్ క్యాంప్ లో ఉన్నారని యూపీహెచ్ సీ సిబ్బంది తెలుపగా, పైడిపల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్న ఆశా వర్కర్లతో పాటుగా వైద్యం చేయించుకుంటున్న పేషెంట్స్ తో కలెక్టర్ నేరుగా వీడియో కాల్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసిన అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మందులు పిచికారి చేస్తున్న సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి ప్రణాళిక బద్ధంగా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు ప్రబలకుండా మందుల పిచికారి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ మానవతా దృక్పథంతో రోగులకు వైద్యం సేవలు అందించాలని తెలిపారు. మలేరియా డెంగీ విష జ్వరాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఫీవర్ సర్వే ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ నోడల్ ఆఫీసర్ మోహన్ సింగ్, మహమ్మద్ ఇక్బాల్, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**క్రికెట్ ఆడిన కలెక్టర్..**

వరంగల్ వెంకట్రామ జంక్షన్ లో జాతీయ క్రీడోత్సవ ర్యాలీని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో సరదాగా కాసేపు క్రికెట్ ఆడారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com